EAPCET CODE GIET

GLOBAL STANDARDS GIET AUTONOMOUS NAAC 'A+' ACCREDITED

GIET ENGINEERING COLLEGE

Approved by AICTE, Affiliated to JNTUK, Non-Minority Institution

GIET Campus, Chaitanya Knowledge City, NH-16, Rajamahendravaram | www.gietec.ac.in

B.Tech. Admission Notification
CATEGORY-B & SPOT ADMISSIONS

Applications are invited from eligible students seeking admission to B.Tech. programmes under the 15% NRI / NRI Sponsored Quota and Spot Admissions for the Academic Year 2026–27.

Available Branches: CSE, CSE AI & ML, CSE - Data Science, Information Technology, ECE, Mechanical

Applicants are required to fill in the online application form and upload all the necessary supporting documents.

Last Date for Submission: 26th October 2026, before 5:00 PM.

Admissions will be made in accordance with the rules and regulations prescribed by the Andhra Pradesh State Council of Higher Education (APSCHE) and other applicable authorities.

For application and further details call on 9949993483 or visit www.gietec.ac.in

Sd/- SECRETARY

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అధికృత అధికారి కార్యాలయం : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ. మరియు బ్రాంచ్ ఆఫీస్: కాకినాడ-533001, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. బ్రాంచ్ ఆఫీస్: అమలాపురం

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచి ఆఫీస్ : పెద్దాపురం. 11-1-1/2, 1వ అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పై అంతస్తులో, సామర్లకోట - 533440, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు)/ హామీదార్లు/దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

వారి యొక్క చివరగా తెలిసిన చిరునామాలకు పంపిన నోటీసులు అందకుండా తిరిగి వచ్చినవి. కాబట్టి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి ఈ విషయం తెలియజేయబడుతుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) గంపల లోవరాజు, తండ్రి: సత్యం, ఫ్యాన్సీ షాప్, డి.నెం. 4-235, అంబేద్కర్ వీధి, అన్నవరం, శంఖవరం మండలం-533406, కాకినాడ జిల్లా.
2) గంపల లోవకుమారి, తండ్రి: లోవరాజు, హౌస్ వైఫ్, డి.నెం. 4-235, అంబేద్కర్ వీధి, అన్నవరం, శంఖవరం మండలం-533406, కాకినాడ జిల్లా.
3) వీది చిన్న శ్రీను, తండ్రి: నరయుడు, డి.నెం. 6-101, హరిజనపేట, జి.మేడపాడు, పెట్లపాలెం, సామర్లకోట మండలం-533434, తూర్పుగోదావరి జిల్లా
4) వైరాల సతీష్, తండ్రి: బుచ్చిబాబు, డి.నెం. 4-203, ఎస్‌సి వీధి, అన్నవరం-533406, తూర్పుగోదావరి జిల్లా.

NPA తేది	31.12.2020
డిమాండ్ నోటీసు తేది	29.06.2026
లోను ఋణం మొత్తం	రూ.6,00,000/-(అక్షరాల ఆరు లక్షల రూపాయలు మాత్రమే)
లోను అగ్రిమెంట్ నెం.	PEDPUTF1807280001
ది.28.04.2026 నాటికి బకాయి మొత్తం	రూ.22,13,877/- (అక్షరాల ఇరవైరెండు లక్షల పదమూడు వేల ఎనిమిది వందల డబ్బై ఏడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరాలు - లోను అగ్రిమెంట్ నెం. PEDPUTF1807280001
తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ జిల్లా, జి.మేడపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామం అకౌంట్స్, హరిజన్ కోలనీ, దగ్గర డోర్ నెం. 6-9 నందు147 చ.గ.ల విస్తీర్ణంలో ఖాళీ స్థలముకు కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు: రాజ వీధి - 50 అడుగులు, దక్షిణం: గంపల యేసయ్య ఇల్లు - 31 అడుగులు, పడమర: విక్రేతల మిగిలిన స్థలం - 35 అడుగులు, ఉత్తరం: విక్రేతల మిగిలిన స్థలం - 31 అడుగులు.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: కాకినాడ. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | తుని బ్రాంచి
డోర్.నెం.6-7-1/2, బాలాజీ రోడ్డు, తుని, కాకినాడ జిల్లా, ఏపి-533401. ఈమెయిల్: tuni@bankofbaroda.bank.in, ఫోన్: 08854-252556.

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) &8(6) లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో" అలా మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

1 | ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ చిత్ర వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: చిత్ర అప్పల స్వామి, డి.నెం. 1-49, లచ్చిరెడ్డిపాలెం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా, పిన్-533406.
మొత్తం బకాయి: హోమ్ లోన్ కోసం: రూ. 6,96,535/- + అన్ సర్వీస్ వడ్డీ + వర్తించని వడ్డీ మరియు ఇతర చట్టపరమైన ఛార్జీలు, టాప్ అప్ లోన్ కోసం: రూ. 8,71,132/- + అన్ సర్వీస్ వడ్డీ + వర్తించని వడ్డీ మరియు ఇతర చట్టపరమైన ఛార్జీలు, మొత్తం: రూ. 15,67,667/- (అక్షరాలా పదిహేను లక్షల అరవై ఏడు వేల ఆరు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ మరియు ఇతర చట్టపరమైన ఛార్జీలు.

స్థిరాస్తి యొక్క వివరములు
తూర్పు గోదావరి జిల్లా, తుని ఎస్.ఆర్.ఓ, తుని మండలం, వీరవరం గ్రామం, బత్తాయి తోట వీధి, టి.ఎస్. నెం. 211, ఆర్.ఎస్.నెం. 214, డి.నెం. 5-12-3/1, ఎ షెడ్యూల్ అని పిలువబడే స్థలం విస్తీర్ణం 600 చ.గజాలలో 45 చదరపు గజాల అవిభాజ్యపు వాటాకి సంబంధించిన బి షెడ్యూల్ లో సాయి మిత్ర అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. 202. హద్దులు: ఉత్తరం: బత్తాయి తోట వీధి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: జి.వి. రమణ మూర్తి గారి ఇల్లు.

ఈ-వేలం తేది & సమయం: 26-11-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు

రిజర్వ్ ధర: రూ.25,00,000/- (కనిష్టంగా), ఈఎండీ: రూ.2,50,000/- బిడ్ పెంపు మొత్తం: రూ.15,000/-

ఆస్తి తనిఖీ తేదీ & సమయం: 25.11.2026 తేది మధ్యాహ్నం 3.00 గంటలకు

స్వాధీనత స్థితి (నిర్మాణాత్మకంగా / భౌతికంగా): భౌతిక స్వాధీనం (13(4) తర్వాత)

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. +91 6385330870 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: తుని, తేది: 21.10.2026 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

అప్పుడు.. ఇప్పుడు.. సేవకే

ప్రజలకు సేవ చేయాలనే తపన ఉండాలే గాని ఏదో రకంగా ముందుకు సాగొచ్చు. గత ప్రభుత్వంలో వలంటీర్‌గా.. ఇప్పుడు వైఎస్ జగన్ ఆశయాల మేరకు రాజకీయాల్లో వచ్చి ఆమె శెభాష్ అనిపించుకున్నారు. బిక్కవోలు మండలం కాపవరానికి చెందిన సత్య కాపవరం ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ప్రజలకు సేవలందించిన వలంటీర్లను ప్రత్యక్ష రాజకీయాల్లో భాగస్వాములను చేసి నాయకులుగా తీర్చిదిద్దుతామన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం మేరకు రాజకీయాల్లోకి వచ్చినట్లు ఆమె తెలిపారు. గతంలో వలంటీర్‌గా



కాపవరం ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన మాజీ వలంటీర్ సత్య, పక్కన ఆమె భర్త

ప్రజలకు సేవలందించిన అనుభవంతో, రాజకీయాల్లోకి వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సత్య అంటున్నారు. తాజా మాజీ ఎంపీటీసీ మారేళ్ల భీష్ముడు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. -అనపర్తి

నివురుగప్పిన నిప్పులా..

ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాల్లో అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ కత్తిమీద సాముగా మారింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలకు ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేసి ఓటర్లకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యం పంచాయతీ బలుసుతిప్ప, పల్లం గ్రామాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగిన దాడుల్లో ముగ్గురు మృతి చెందారు. కాట్రేనికోన మండలం బలుసుతిప్ప, పల్లం, కొత్తపాలెం, మొల్లేటిమొగ, పోర, చిర్రయానం, కుండలేశ్వరం, ఐ.పోలవరం మండలంలో భైరవపాలెంలో అనేక హింసాత్మక ఘటనలు జరిగాయి. ఈ గ్రామాల్లో రాయలసీయను తలదన్నే తీరులో రాజకీయం జరుగుతోంది. కాట్రేనికోన జెడ్పీటీసీ అభ్యర్థులుగా రెండు వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన



గత ఎన్నికల్లో పల్లం పోలింగ్ కేంద్రానికి వెళ్లే రోడ్డులో బెదిరింపులకు పాల్పడిన వారిని చెదరగొడుతున్న పోలీసులు (ఫైల్)

వారిని ఇరు ప్రధాన పార్టీలు బరిలోకి దింపాయి. సమస్యాత్మక గ్రామాలకు చెందిన ఓ సామాజిక వర్గంలో కుల కట్టుబాట్లకు ప్రాధాన్యం ఇస్తారు. ఆ కట్టుబాట్లతో పెద్దలు కట్టడి చేయడంతో ఓటుకు సంకెళ్లు పడే పరిస్థితి ఉంటుంది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ప్రత్యేక బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఓటర్లకు రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది. -కాట్రేనికోన

నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

- ట్రాక్టర్ ఢీకొని ఇంటర్ విద్యార్థిని మృతి
- తల్లితో స్కూటీపై కళాశాలకు వెళుతుండగా ఘటన

కాకినాడ రూరల్: ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలైంది. ఓ విద్యార్థినిని ట్రాక్టర్ రూపంలో మృత్యువు కబళించింది. తిమ్మాపురం పోలీసుల కథనం ప్రకారం.. పండూరు వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుత్తులవారిపాలెం గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని టేకు మూడి తనుశ్రీ (16) మృతి చెందింది. కాకినాడలోని ప్రైవేట్ కళాశాలలో తనుశ్రీ ఇంటర్ చదువుతోంది. ఉదయం ఆమెను కళాశాల వద్ద దించేందుకు తల్లి సత్యశ్రీ స్కూటీపై తీసుకు వెళుతుండగా, పండూరు ఆంజనేయ స్వామి విగ్రహం సమీపంలోకి వచ్చేసరికి వెనుక నుంచి ట్రాక్టర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ స్కూటీని ఢీకొంది. తల్లీకుమార్తెలు రోడ్డుపై పడిపోయారు. తనుశ్రీ పైనుంచి ట్రాక్టరు దూసుకుపోయింది. ఆమె తీవ్రంగా గాయపడగా పవర జంక్షన్ వద్ద ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. ప్రమాదం నుంచి సత్యశ్రీ ప్రాణాలతో బయటపడింది. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



టేకుమూడి తనుశ్రీ (ఫైల్)

చిట్టితల్లీ.. ఎక్కడున్నావ్..!

- సముద్రంలో గల్లంతైన బాలిక కోసం తల్లిదండ్రుల రోదన
- పెరుమాళ్లపురం బీచ్‌లో ఘటన

తొండంగి: అల్లారు ముద్దుగా పెంచుకున్నాం.. నువ్వే ఇంటికి వెలుగు అనుకున్నాం.. మా చిట్టితల్లి ఎక్కడున్నావ్.. అంటూ సముద్రంలో గల్లంతైన ఓ బాలిక కోసం తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఓ పుట్టినరోజు వేడుకకు వెళ్లి, తర్వాత రోజు సముద్ర స్నానానికి వెళ్లిన ముగ్గురిలో ఇద్దరు సురక్షితంగా కొట్టుకురాగా, ఓ బాలిక గల్లంతైన ఘటన పెరుమాళ్లపురం బీచ్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. యు.కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామానికి చెందిన చీకట్ల నానిబాబుకు భార్య కామేశ్వరి, కుమార్తె యశ్వంతిక (12), కుమారుడు యశ్వంత్ ఉన్నారు. నానిబాబు తాపీమేస్త్రిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుమార్తె యశ్వంతిక కాకినాడ సమీపంలో పండూరు వద్ద అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతుంది. దసరా సెలవులకు గురుకుల పాఠశాల నుంచి ఎండపల్లి వచ్చింది. గురువారం నానిబాబు బావమరిది కుమారుడు పుట్టినరోజు వేడుక కోసం భార్య కామేశ్వరి, యశ్వంతిక, యశ్వంత్‌లు బంధువులతో కలిసి దుర్గాడ గ్రామానికి



యశ్వంతిక (ఫైల్)





కుమార్తె గల్లంతవ్వడంతో గుండెలవిసేలా రోదిస్తున్న తల్లి కామేశ్వరి, తండ్రి నానిబాబు

శ్వరి, కుమార్తె యశ్వంతిక (12), కుమారుడు యశ్వంత్ ఉన్నారు. నానిబాబు తాపీమేస్త్రిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుమార్తె యశ్వంతిక కాకినాడ సమీపంలో పండూరు వద్ద అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతుంది. దసరా సెలవులకు గురుకుల పాఠశాల నుంచి ఎండపల్లి వచ్చింది. గురువారం నానిబాబు బావమరిది కుమారుడు పుట్టినరోజు వేడుక కోసం భార్య కామేశ్వరి, యశ్వంతిక, యశ్వంత్‌లు బంధువులతో కలిసి దుర్గాడ గ్రామానికి వెళ్లారు. పుట్టిన రోజు వేడుకల్లో ఎంతో సరదాగా గడపారు. అందరినీ నవ్వుతూ పలకరించారు.

మరుసటి రోజు ఇలా..

కాగా శుక్రవారం యశ్వంతిక బంధువులైన చీకట్ల మాధవి, ఎం.శ్యామల మరికొంత మంది బంధువులు కలసి పెరుమాళ్లపురం బీచ్‌కు సముద్ర స్నానం చేసేందుకు వెళ్లారు. సముద్రంలో అలల ఉధృతికి ముగ్గురూ మునిగిపోయారు. శ్యామల, మాధవిలు బయటకు రాగా యశ్వంతిక గల్లంతైంది. దీంతో స్థానిక మత్స్యకారులు ఆ బాలికను వెతికేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ సంఘటనతో బంధువులంతా శోకసంద్రంలో మునిగిపోయారు.

దసరా సెలవులకు వచ్చి శాశ్వతంగా సెలవు పెట్టి వెళ్లిపోయావమ్మా అంటూ తల్లిదండ్రులు కామేశ్వరి, నానిబాబు, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. కుమార్తె గల్లంతైన ఘటనపై నానిబాబు తొండంగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జగన్మోహన్‌రావు తెలిపారు.

పోక్సో కేసుల్లో నిర్లక్ష్యం వైఖరి తగదు

అయినవిల్లి: పోక్సో కేసుల్లో బాధితులకు న్యాయం జరగాలంటే పోలీసులు, ప్రాసిక్యూషన్, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మానవ హక్కుల వేదిక సభ్యులు అన్నారు. శుక్రవారం అయినవిల్లి మండలంలోని ఓ గ్రామంలో బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులను కలసి వివరాలు తెలుసుకున్నారు. పోక్సో కేసుల్లో విచారణ సజావుగా సాగి, నిందితులకు చట్ట ప్రకారం శిక్షపడేలా పోలీసులు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కేసుల్లో నిష్పక్షపాతంగా పనిచేస్తే నేరస్తులకు శిక్షలు పడే అవకాశం ఉంటుందన్నారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసే దశ నుంచి నిందితులకు శిక్ష పడే వరకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు అందాల్సిన న్యాయపరమైన, ఆర్థికపరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ముత్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

కొత్తపేట: ఓ వ్యక్తి మృతి ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సురేంద్ర తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పలివెల చేరేపాలెం గ్రామానికి చెందిన పోలిశెట్టి వెంకటేశ్వరరావు భార్య, కుమారుడు, కోడలు గత కొంత కాలంగా క్రితం కొత్తపేట బాబులు కాలనీకి వచ్చి నివాసం ఉంటున్నారు. వెంకటేశ్వరరావు మాత్రం మద్యానికి బానిసై, మతిస్థిమితం లేక వారితో వెళ్లకుండా అరటి ఆకులు కోసుకుని హోటళ్లకు అమ్ముకుంటూ స్థానిక నాయుడు మిల్లు పక్కన ఉండేవాడు. కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యం కూడా చేయించారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని బొబ్బర్లంక – అమలాపురం పంట కాలువలో వెంకటేశ్వరరావు (56) మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు అతని కుమారుడు దుర్గారావుకు తెలిపారు. దానితో అతను వెళ్లి పరిశీలించి ఆ మృతదేహం తన తండ్రిదేనని గుర్తించాడు. మతిస్థిమితం లేని కారణంగానో, ప్రమాదవశాత్తో కాలువలో పడిపోయి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. దుర్గారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సురేంద్ర తెలిపారు.

రాష్ట్రంలో దుర్మార్గంగా ఎన్నికలు

- ఇది కూటమి ప్రభుత్వానికి మాయని మచ్చ
- ప్రముఖ న్యాయవాది జగ్గారపు మల్లికార్జున

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అత్యంత దుర్మార్గంగా ఉందని, ఇది కూటమి ప్రభుత్వానికి మాయని మచ్చలాందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది జగ్గారపు మల్లికార్జున అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా తాను రాజకీయాల్లో ఉన్నానని.. కాకినాడ రూరల్, పిఠాపురం నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానన్నారు. రాష్ట్రంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ చూస్తే బాధ కలుగుతుందని అన్నారు. కనీసం నామినేషన్లు వేసే పరిస్థితి కూటమి ప్రభుత్వం కల్పించలేదని, ఇతర అభ్యర్థులపై



ఆయుధాలతో దాడులకు దిగడం సిగ్గు చేటన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా తుని, తొండంగి మండలాల్లో కూటమి అభ్యర్థులు కాకుండా మిగతా ఎవరైనా నామినేషన్లు వేయడానికి ప్రయత్నిస్తే, వారిపై అధికారులు, పోలీస్ వ్యవస్థ ముందే దాడులకు దిగడం దారుణమన్నారు. దీనిపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని వ్యవస్థలను ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. 50 నుంచి 60 శాతం నామినేషన్లు వేయకుండా అడ్డుపడిందన్నారు. కూటమిలో 30 శాతం టికెట్లు అడిగే ప్రయత్నంలో జనసేన ఉందని, కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టడం లేదన్నారు. షాడో సీఎంగా ఉన్న లోకేష్ ఇప్పటివరకు రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలపై నోరు విప్పలేదని, చంద్రబాబు మద్దతుతోనే ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారన్నారు. కత్తులు, గొడ్డళ్లతో బెదిరిస్తే నామినేషన్లు ఎలా వేస్తారని, దీనిపై సీట్ల కోసం పాకులాడుతున్న పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టాలన్నారు. తమ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయదని, కానీ కూటమి అభ్యర్థులను ఓడించే ప్రయత్నం చేస్తామన్నారు.

భర్త హత్య కేసులో జైలు

కాకినాడ లీగల్: భర్తను హత్య చేసిన కేసులో భార్యకు, ఆమెతో సహజీవనం చేస్తున్న వ్యక్తిక